వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 21 నవంబర్ 2022

సిఎం సభకు ముమ్మరంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 25న రానుండడంతో బహిరంగసభా ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ గిరీషా, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జేసీ, ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్‌ల పర్యవేక్షణలో సభ ఏర్పాట్లు గత రెండు రోజులుగా జరుగుతున్నాయి. కదిరిరోడ్డులోని టిప్పుసుల్తాన్ మైదానంలో సిఎం బహిరంగసభ నిర్వహణ ఉంటుందని, బిటి కళాశాల మైదానంలో హెలిప్యాడ్‌లో దిగి రోడ్డుమార్గాన బహిరంగసభకు రానున్నట్లు తెలిపారు. ఈ రెండు మైదానాలను పరిశీలించిన అధికారులు ముమ్మరంగా ఏర్పాటు చేపట్టారు. ముఖ్యమంత్రి నిర్వహించే సభా ప్రాంగణాన్ని ఇప్పటికే కోఆర్డినేటర్ తలసిల రఘురాం పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మంగళవారం రానున్నట్లు తెలిపారు. ఈ సభాస్థలి పరిశీలనలతో ఇతర అధికారులు పరిశీలించారు.

జాతీయ రహదారిలో టిప్పర్లకు డోర్లు లేకుండా బెరైటీస్ సరఫరా

– పొంచి ఉన్న ప్రమాదాలు

ఓబులవారిపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

మంగంపేట ఏపీఎండీ సీ బెరైటీస్ స్టాక్ మార్కెట్ నుంచి లారీలతో డోర్లు లే కుండా బెరైటీస్‌ను సరఫరా చేయడం వల్ల హైవే రోడ్డులో కొన్ని చోట్ల బెరైటీస్ రాళ్లు రోడ్డుపై పడడంతో రాత్రివేళల్లో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. ముగ్గురాళ్లు రోడ్డుపై పడడంతో గతంలో కూడా వాహనదారులు ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన సంఘటనలు కూడా లేకపోలేదు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. యథేచ్ఛగా వ్యాపారులు రక్షణ తలుపులు వాహనాలకు బిగించకుండా ఓపెన్ డోర్లతోనే బెరైటీస్‌ను యంత్రాల ద్వారా వారి వారి కంపెనీలకు సరఫరా చేస్తుండడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పర్యవేక్షించాల్సిన అధికారులు పరిశీలించి ప్రమాదాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

ఆంజనేయ స్వామి భూములపై నత్త నడకన విచారణ

నిర్మాణాలు చేపట్టినా నోటీసులు ఇవ్వని పరిస్థితి - ఇంత వరకూ చర్యలు చేపట్టని అధికారులు
కేవలం విచారణ పేరుతో కాలయాపన - ఒక సెంటు భూమిని స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు
కోట్ల రూపాయల దేవుని భూములు స్వాహా!

బద్వేలు, నవంబరు 20 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి మాన్యం భూములు 20 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురయ్యాయని, వీటిపైన అధికారులు చర్యలు తీసుకోలేదని ఈ మధ్య కాలంలో వార్త దినపత్రికలో ప్రచురితమైన వెంటనే అధికారులు విచారణ ప్రారంభించారు. కానీ నామమాత్ర విచారణ నత్త నడకన జరగడంతో ఒక్క సెంటు భూమిని కూడా స్వాధీనం చేసుకోలేని పరిస్థితి గత కొన్నేళ్ళుగా సాగుతోంది. 20 ఎకరాలకు పైగా మాన్యం భూములు ఆక్రమణకు గురైతే అధికారులు మారుతున్నారే తప్ప వాటిపైన ఏ అధికారి దృష్టి పెట్టిన పాపాన పోలేదు. కేవలం పత్రికలో వచ్చిన వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు ఏదో ఒక నివేదిక పంపుతూ కాలం దాటఏస్తున్నా తప్ప భూములు ఎలా ఆక్రమించారు? స్వాధీనం చేసుకునే విధానం ఎలా అనే దానిపై దృష్టి పెట్టనట్లు కనపడడం లేదు. ఇప్పటికే కొన్ని ఎకరాలలో పెద్ద పెద్ద భవనాలు కూడా నిర్మించారు. గత 5 సంవత్సరాల క్రితం మైదుకూరు రోడ్‌లోని సుశీలమ్మ మిల్లు ఆనుకుని ఉన్న స్థలాలన్నీ ఖాళీగా ఉన్న నేపథ్యంలో వాటిపైన అప్పుడే అధికారుల దృష్టికి తీసుకెళ్ళినపుడు చర్యలు తీసుకొని ఉండి ఉంటే ఈ రోజు నిర్మాణాలు జరిగేవి కాదు. అధికారులు పూర్తిగా ఆ భూములను వదిలేయడంతో పత్రికల్లో వచ్చిన వార్త ఆధారంగా వెంటనే నిర్మాణాలు చేపట్టారు. అప్పుడు కూడా భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారికి నోటీసులు జారీ కాలేదు. హెచ్చరికలు లేవు. వారిపైన కఠిన చర్యలు లేవు. కానీ ఆక్రమించిన వారు కోర్టు ద్వారా ఏదో పత్రాలు తెచ్చుకున్నారనే నెపంతో వారిని వదిలేస్తూ అధికారులు కూడా కోర్టుకు వెళ్ళినా ఇంత వరకూ స్వాధీనం చేసుకోలేక పోయారు. మాన్యం భూములు ఇతరులకు ఎలా స్వాధీనం అవుతాయి. ఆంజనేయ స్వామి దేవాలయానికి భూములు దాతలు ఇచ్చిన ఉద్దేశ్యం దేవాలయం అభివృద్ధి కొరకు, కానీ వాటిని ఎలా మార్పు చేయగలుగుతున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో దేవుని మాన్యాలు ఆక్రమణలపై ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి నిర్మాణాలు ఉన్నా, భవనాలు ఉన్నా వాటిని శిథిలం చేసి స్వాధీనం చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కానీ బద్వేలులో మాత్రం కబ్జాదారులకు మాన్యం భూములు కట్టబెట్టినట్లుగా కనపడుతుంది తప్ప, వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు కనపడడం లేదు. బద్వేలు పట్టణం నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఎకరా కోటి రూపాయలు విలువ ఉంటే, పట్టణంలో మాన్యం భూములు 20 ఎకరాలు ఆక్రమణ అయ్యాయంటే వాటి విలువ ఎన్ని కోట్లో అధికారులే అంచనా వేయాలని భక్తులు కోరుతున్నారు. ఇన్ని కోట్ల రూపాయలు విలువ చేసే భూములు ఆక్రమణకు గురయ్యాయంటే అధికారుల అలసత్వమా, నిర్లక్ష్యమా? లేక అధికారులు కట్టబెట్టేందుకే మాన్యం భూములను దాతలు ఇచ్చారా? అనేది బద్వేలులో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు ఆక్రమణ అవుతూనే ఉన్నాయి. దీనికి తోడు మాన్యం భూములు కూడా ఆక్రమణకు గురవుతుంటే అధికారులు చూస్తూ ఉండడం ఎంత వరకు సమంజసం అని భక్తులు, పట్టణ వాసులు మండిపడుతున్నారు. వాటిపైన సమగ్ర విచారణ చేపట్టి మాన్యం భూములను ఇప్పటికైనా స్వాధీనం చేసుకోవాలని ఆంజనేయ స్వామి భక్తులు, దాతలు కోరుతున్నారు.

విచారణ పేరుతో కాలం దాటవేస్తున్న అధికారులు :

మాన్యం భూములపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని స్వాధీనం చేసుకోక పోగా, విచారణ పేరుతో కాలయాపన చేయడం వలన ఆక్రమణదారులకు అవకాశం కల్పించినట్లవుతుందని భక్తులు పేర్కొంటున్నారు. 20 ఎకరాలలో 10 ఎకరాలైనా స్వాధీనం చేసుకోగలరా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ రోజు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయనే అంశంపై బద్వేలులో చర్చనీయాంశంగా మారింది. అందరికీ తెలిసినా అధికారులే చర్యలు తీసుకోవాలి కాబట్టి భక్తులు, ప్రజలు ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు. స్వామికే శరగోపం పెడుతున్న ఆక్రమణదారులపై విచారణ పేరుతో కాలయాపన చేయకుండా సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సౌమ్యనాథుడు టిటిడి పరిధిలోకి

సౌమ్యనాథ ఆలయం. సౌమ్యనాథ ఆలయాన్ని పత్రాలను టిటిడికి అప్పగిస్తున్న ఛైర్మన్

నందలూరు, నవంబరు 20 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంను ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోకి వెళ్లడం జరిగింది. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం టిటిడి ఆధీనంలోకి వెళ్లడం ఒకవైపు ఆనందంగా ఉన్నా మరోవైపు ఎన్నో ఆలోచనలకు రేకెత్తిస్తున్నాయి. టిటిడివారు ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తారా? యదావిధిగా కొనసాగిస్తారా అనే ఆలోచనలో భక్తులు ఉన్నారు. ప్రస్తుతానికి సౌమ్యనాథస్వామి ఆలయం శుక్ర, శని, ఆదివారాల్లో భక్తుల తాకిడి, ప్రత్యేక పూజలు, కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా పేరున్న ఇక్కడ 108 ప్రదక్షిణలు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం టిటిడి వారి ఆధీనంలోకి వెళ్లిన నేపథ్యంలో ఇటువంటి ఆచారాలకు ఫుల్‌స్టాప్ పెడతారని, గుడి లోపల 108 ప్రదక్షిణలు జరగకపోవచ్చని భక్తుల్లో అనుమానాలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి నేటి నుంచి పూజలు, అర్చనలు తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన పూజారులు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమైన ఆలయ విలీన ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. ఇందులో ఆలయానికి సంబంధించిన భూములు, ఆస్తులు, ఆలయ విస్తీర్ణంపై, ఆభరణాలు టిటిడికి చెందిన 16 శాఖల అధికారులు వచ్చి గణన చేశారు. పూజల అనంతరం ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న సౌమిత్రి, గౌరవ అధ్యక్షులుగా ఉన్న మేడా విజయభాస్కర్‌రెడ్డి చేతులమీదుగా టిటిడి డిప్యూటి ఇఒ నటేష్‌బాబుకు పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారు సౌమ్యనాథస్వామి ఆలయంను విలీనం చేసుకొన్న సందర్భంగా భక్తులకు ప్రస్తుతం జరుగుతున్నటువంటి అన్ని పూజలు, అర్చనలకు టిటిడివారు సానుకూలంగా స్పందించాలని కోరామన్నారు. ప్రతి శనివారం సుమారు 5 వేల నుండి 8 వేల వరకు భక్తులు సౌమ్యనాథస్వామిని దర్శించుకోవడానికి వస్తారని, వారికి ఆలయంలో అన్న ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇదే విధానాన్ని టిటిడివారు కల్పించాలని కోరామన్నారు. అలాగే ఆలయంలో పనిచేస్తున్న అర్చకులు, తోటమాలిలు, బోయలకు, నాయీ బ్రాహ్మణులు స్వామివారిని నమ్ముకొని కొన్నేళ్ల నుంచి సేవలందిస్తున్నారని, వారిని యదావిధిగా కొనసాగించాలని టిటిడిఒ అధికారులను కోరామన్నారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ఎవరైతే పని చేస్తున్నారో వారి పేర్లను రాతపూర్వకంగా తెలియజేయాలని, ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని అన్నారన్నారు. నేటి నుండి తిరుమల తిరుపతి దేవస్థాన ఆధీనంలో సౌమ్యనాథస్వామి పూజలు నిర్వహించబడతాయని, ప్రస్తుతానికి నలుగురు సెక్యూరిటీ గార్డులు, ఇద్దరు హోంగార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒంటిమిట్ట నుండి వీరికి విధులు చేపట్టేందుకు సూచనలు ఇస్తామని నటేష్‌బాబు తెలిపారు. ఆలయంలో స్వామి వారి ఆభరణాలు తూనికల కొలతల అధికారులు పరిశీలించారు. ఆలయాలు అభివృద్ధి చేయడమే ధ్యేయంగా టిటిడివారు ఆలయాల విలీనాన్ని చేపడుతున్నారని, ఇందులో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని టిటిడి జనరల్ సెక్షన్ ఇఒ గుణభూషణ్‌రెడ్డి, హెచ్ఆర్ డిప్యూటి ఇఒ గోవిందరాజులు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అర్చనలు, ప్రత్యేక పూజలు, సహస్ర నామాలంకరణ, వసంతోత్సవం, వైకుంఠ ఏకాదశి, కళ్యాణోత్సవం వంటి కార్యక్రమాలు (మిగతా IIవ పేజీలో)

శ్రీవారిసేవకు అమర్‌నాథ్‌రెడ్డి ప్రీతిపాత్రుడు

ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా ఛైర్మన్ జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి శ్రీవారి సేవకు ప్రీతిపాత్రుడు అయ్యారని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. ఆదివారం సాయంత్రం ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 20వ పాదయాత్రను పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఆర్‌టిసి ఛైర్మన్ బుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 19 సార్లు పాదయాత్ర చేపట్టి శ్రీవారి మొక్కులు చెల్లించుకొని ప్రస్తుతం 20వ సారి శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రుడుగా పాదయాత్ర చేపడుతున్నారని వారు అన్నారు. ముఖ్యంగా కఠోరమైన చలిని దృష్టిలో ఉంచుకొని వేలాది మంది వేంకటేశ్వర భక్తులతో పాదయాత్ర చేసి రాష్ట్ర రిత్రలో 20 సార్లు పాదయాత్ర చేసిన ఘనత అమర్‌నాథ్‌రెడ్డికే దక్కుతుందని వారు అన్నారు. ముఖ్యంగా పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు నడిచిన కాలిబాటను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నుండి ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కాలిబాటను పూలబాటగా మార్చాలని ఆయన ప్రయత్నాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కలియుగ దైవాన్ని కోరుకున్నట్లు అంజాద్‌బాషా, మల్లికార్జున రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో నిత్యానందరెడ్డి, రైల్వేకోడూరు వైసిపి నాయకులు, ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపికి చెందిన ప్రముఖులు కొప్పల శంకరయ్య, రమేష్, మహేశ్వర్‌రెడ్డి, సుబ్రమణ్యంరాజు, బిసి మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, నారాయణరాజుపోడు ఎంపిటిసి

జనార్దన్‌రాజు, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఎమ్మెల్యే కొరముట్ల సంఘీభావం

రైల్వేకోడూరు మండల పరిధిలోకి జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభం కాగానే రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, అన్వర్‌బాషా, కరిముల్లా, దళిత నాయకులు ఆర్‌వి రమణ, దమ్ము రఘు, అనంతరాజుపేట ఎంపిటిసి జనార్దన్‌రాజు, మల్లి, వైసిపికి చెందిన మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, శ్రీరామ్‌వినోద్, సిద్దయ్య, మహేశ్వర్‌రెడ్డి, కొప్పల శంకరయ్యతో పాటు బిసి మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, ఉప్పరపల్లె సర్పంచ్ ఆనాల కవిత, ఆనాల చెంగల్‌రెడ్డి, మాధవరంపోడు గ్రామానికి చెందిన కంచిరాజు రామరాజు, పెంచల్‌రెడ్డి, వైసిపికి చెందిన అతిరథ మహారథులు పాల్గొనగా అల్పాహార విందును వైసిపి ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, ఆయన మిత్రబృందం పాల్గొన్నారు.

హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం

ఆటో లారీ ఢీ : ముగ్గురు మృతి

సంఘటనా స్థలాన్ని పరిశీస్తున్న పోలీసులు

ముద్దనూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :

ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలోని కడప తాడిపత్రి హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆటో లారీ ఢీకొన్న సంఘటనలో పొట్ల దుర్తి గ్రామానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ముద్దనూరు సిఐ మోహన్ రెడ్డి తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొట్ల దుర్తి గ్రామానికి చెందిన దస్తగిరి (45) తన భార్య సరస్వతి (35)కు ఆరోగ్యం సరిగా లేనందున, కొండాపురం మండలంలోని దత్తాపురం గ్రామంలో తాయత్తు కట్టించుకుని తిరిగి పోట్లాదికి బయలుదేరారు. అయితే వీరు ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలోని హైవేకి రాగానే ఎదురుగా వస్తున్న లారీ ఆటో ఢీకొన్న సంఘటనలో దస్తగిరి (45) సరస్వతి (35) లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఆటోడ్రైవర్ ప్రేమ్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

సమస్యల సుడిగుండంలో అగ్రహారం

- గ్రామాల తరలింపులో అధికారుల నిర్లక్ష్యం

- అవగాహన లోపంతో ఏపీఎండీసీ సంస్థకు కోట్లాది రూపాయలు నష్టం

ఓబులవారిపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:



అగ్రహారం గ్రామం.

అగ్రహారం గ్రామం తరలింపులో అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అలసత్వం వెరసి ముందస్తు ఆలోచన, అవగాహన లోపాలు కొందరి అధికారుల అత్యుత్సాహ నిర్ణయాలతో గ్రామాలను తరలించడంలో కొంత వరకు అధికారుల లోపంతోనే ఈ గ్రామాలకు తిరిగి తరలించాలన్న సంస్థకు కోట్లాది రూపాయలు నష్టం వస్తుందని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత 11 సంవత్సరాల క్రితం అగ్రహారం గ్రామ ప్రజలకు పరిహారం ఇచ్చారు. ఆ తరువాత ఏపీఎండీసీ అధికారులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఇంటి స్థలాలు కానీ, ఇంటి నిర్మాణ పనులు కానీ చూపడంలో విఫలమైనట్లు తెలుస్తోంది. ఆ తరువాత ఆ గ్రామం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. పలుమార్లు జ్వరాలు, అంటువ్యాధులు, బ్లాస్టింగ్ సమస్యలు, విష సర్పాలు, అడవి పందుల స్వైర విహారం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల గోడలు నేలకొరగడంతో గాయాలపాలై బాలుడు మృత్యువాత పడ్డారు. అయితే ఇవన్నీ అధికారుల నిర్లక్ష్యంతోనే వారి ముందు చూపు ఆలోచనలు వారి లోపాల వల్లే అగ్రహారం గ్రామం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పునరావాస గ్రామాలను తరలించి వాటి గ్రామాలను నిర్మించే సమయంలో 1కి 10సార్లు సమావేశాలు అధికారుల కమిటీ వేసి ఎక్కడైతే గ్రామాలు సురక్షితంగా చూసి సమస్యలు లేకుండా ఉండే చోటే పునరావాస నిర్మానాలు చేపట్టాలే తప్ప కొమ్మపై కూర్చొని చెట్లు నరుకున్న చందంగా గని కింది భాగంలో పునరావాస గ్రామాన్ని నిర్మించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విస్తరణ జరిగినప్పుడు బ్లాస్టింగ్ సమయంలో గ్రామాలు ఇబ్బందులు పడతాయా అని ఏపీఎండీసీ అధికారులు ముందస్తు ఆలోచన లేకపోయిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి మా ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రంథాలయ జ్ఞానబండాగారాలు

గ్రంథాలయాలు మేధాశక్తిని పెంపొందిస్తాయి

ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష

కడప, నవంబర్ 20 ప్రభాతవార్త :

విద్యార్థులు విద్యతోపాటు విజ్ఞానం, లోకజ్ఞానం పెంపొందించుకునేందుకు తప్పక గ్రంథాలయాలకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఆదివారం స్థానిక వైయస్సార్ ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఉషారాణి అధ్యక్షతన 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞానబండాగారాలు గ్రంథాలయాలేనని, గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు తమ మేధాశక్తిని చూసుకోవచ్చునని అన్నారు. ఎంతోమంది మహానుభావుల, మేధావుల చరిత్రను తెలుసుకోగలమని జ్ఞానాన్ని సంపాదించవచ్చునని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని అన్నారు. మహానుభావులు, మేధావులు గ్రంథాలయాలకు వెళ్లి తమ మేధాశక్తిని దించుకున్న వారేనని అన్నారు. జిల్లా గ్రంథాలయాల చైర్పర్సన్ లింగాల ఉషారాణి ప్రసంగం లో గ్రంథాలయాల ఆవిర్భావం, ఆవశ్యకత, ఉపయోగం, ప్రయోజనం తదితరాలపై ఎంతో బాగా ప్రసంగించడం జరిగిందని అభినందిస్తూ, గతంలో ఎప్పుడు జరగలేని విధంగా ప్రస్తుతం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. నగరపాలక సంస్థ మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధాశక్తిని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలకు వెళ్లాలని అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్ళే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఎందుకు జరుపుకుంటున్నామనేది చాలామందికి తెలియదని, మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్వాతంత్ర సమరయోధులు అనేక రకాలుగా విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో గ్రంథాలయాల ఏర్పాటు గ్రంథాలయ ఉద్యమకారులు కృషి చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ ఏ మల్లికార్జున రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, అపస్మా రాష్ట్ర అధ్యక్షులు పివి రమణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు లింగాల రాము, సుభాన్ భాష, షేక్ మహమ్మద్ షఫీ, నారపు రెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, ఇతర కార్పొరేటర్లు, స్పోర్ట్స్ స్కూల్ అధికారి డాక్టర్ ఎం రామచంద్రారెడ్డి, ఇతర అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేరు శనగ దిగుబడికి విఘాతాలెన్నో

రైతులకు వ్యవసాయాధికారుల సూచనలు శూన్యం

పీలేరు, నవంబర్ 20 పభాతవార్త :

పడమటి ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను నిర్ధారించే వ్యవసాయానికి వివిధ ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి. దీంతో వ్యవసాయం వ్యయసాయంగా మారింది. ముఖ్యంగా జిల్లాలో ప్రధాన వాణిజ్యపంటైన వేరుశెనగ దిగుబడిలో అనేక విఘాతాలు ఏర్పడడం రైతులను ఆదందోళనలో పడేసింది. సాగునీటి వనరులు లేక విధిలేని పరిస్థితుల్లో వర్షాధారంగా సాగుచేస్తున్న వేరుశెనగ పంటకు పెట్టుబడులు పెరిగి రైతును సంక్షభంలో పడేసింది. దీంతో వ్యవసాయాధారితమైన 80శాతం ప్రజలు ఆర్థిక పరిస్థితి క్షీణించింది. వ్యవసాయంలో వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో రైతులపరిస్థితి ఆధోగతి పాలైంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యామ్నాయ పంటల విధానం సరిగా అమలు కాకపోవడం గమనార్హం. ఈ పంటకు అనేక సంవత్సరాల నుండి ఏర్పడిన వినాశకర పరిస్థితులు అనేక అంశాలపై ఆధారపడినాయి. ముఖ్యంగా పెరిగిన వ్యవసాయ పెట్టుబడి, చీడపీడల, తెగుళ్ళు పంట దిగుబడికి అవరోధం కలిగిస్తున్నాయి. అంతేకాక యాజమాన్య పద్ధతులు, నాణ్యమైన విత్తనాల సేకరణ, భూసారం, రైతు ఆర్థిక పరిస్థతి, అనుకూల పరిస్థితులు, సస్యరక్షణ, ప్రభుత్వ సహకారం, గిట్టుబాటు ధర, మార్కెట్‌సౌకర్యం, స్వయంకృషి లోపం తదితర అంశాలు వేరుశెనగ పంట నిర్వీర్యానికి దోహదమై రైతులను కుంగదీస్తున్నాయి. వేరుశెనగ పంట సాగుకు రైతులు ఇతోధికంగా పెట్టుబడి పెట్టడం, ఆ పంట చేతికందకపోవడం, అప్పులు పాలు కావడం, లాంటివి జరుగుతున్నాయి.

నూతన యాజమాన్య పద్ధతులు :-

వేరుశెనగ పంట సాగులో నూతన వ్యవసాయ విధానాలకు అనుకూలంగా మెలకువలు, జాగ్రత్తలు పాటించడంలో రైతులు విఫలమవుతున్నారు. అధిక మోతాదులో ఎరువులు మందులు వాడడం, వ్యవసాయాధికారుల సలహాలు పాటించకపోవడం, మూడ నమ్మకాలను అవలంభించడం వల్ల పంట దిగుబడికి నోచుకోలేదు. పంట మార్పిడి విధానం రైతులు అనుసరించక అనేక సంవత్సరాల నుండి ఒకే భూమిలో వేరుశెనగ పంటను సాగుచేయడంతో దిగుబడిలో అనేక అనర్థాలు చోటు చేసుకొంటున్నాయి. పంటలు చేతికందకుండా పోతున్నాయి.

వేరుశెనగ మొక్కలు పచ్చగా ఉన్న రానిపంట, వర్షం అధికమై క

చలనచిత్ర పరిశ్రమ సభ్యుల ఆత్మీయ సమావేశం

మదనపల్లెక్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త:

ఏపి ఫిలి ం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ పెడరేషన్ ఎఫ్ 228 ఆధ్వర్యంలో ఆదివారం బిటికళాశాలలోని బీసెంట్‌హాలులో సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ కళాకారులు సాంకేతిక నిపుణులకు పూర్తి సహకారం అందిస్తామని, 20శాతం షూటింగ్స్ ఏపిలో చేయాలనే నిబంధనలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చలనచిత్ర సంఘానికి తెలిపారన్నారు.ఈ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు అభివృద్ధికి సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, కార్మికశాఖ అధికారులు ఏసియల్ రంగరాజు మాట్లాడారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు పెడరేషన్‌చే నమోదు చేసుకొని ప్రభుత్వ పథకాలను పొందవచ్చునన్నారు. తూగు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తనని తనని ఎన్నుకొన్నందుకు పెద్దలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు జెమిని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బాలు, కోశాదికారి మహేంద్ర, కార్యదర్శి వెంకటేష్, వరలక్ష్మి, దనుంజయ, నరసింహులు, మురళి పాల్గొన్నారు.

అర్హులయిన పేదలందరికి భూ పంపిణీ చేయాలి

రామాపురం.నవంబర్ 20 ప్రభాతవార్త

అర్హులయిన పేదలందరికి భూ పంపిణీ చేయాలని మహిళా సమైఖ్య జిల్లా నాయకురాలు సుమిత్ర అన్నారు. ఆదివారం స్థానిక పాత రామాపురంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 8వ విడత భూ పంపిణీలో అర్హులయిన ఎస్సీ, ఎస్టీ, బీసీలందరికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇప్పటికే మండల వ్యాప్తంగా ఉన్న అసైన్డ్ భూములు వందల ఎకరాలు బినామీల పేర్లతో భూ కబ్జాదారులు ఆక్రమించుకున్నారని ఇలాంటి భూ కబ్జాదారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వారి దొంగ పట్టాలను రద్దు చేసి అందుకు సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములు కాపాడాలని అన్ని రకాలుగా అర్హులయిన పేదలకు ఈ భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు మల్లికా, లక్ష్మీదేవి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథుడు టిటిడి పరిధిలోకి

(మొదటి పేజీ తరువాయి)

యధావిధిగా కొనసాగిస్తామని, అలాగే అన్నదానానికి సంబంధించి వచ్చిన సూచనలు పై అధికారులకు తెలియజేసి వీలైనంత త్వరలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దారు ఉదయ్ శంకర్‌రాజు, డిప్యూటి తహశిల్దారు మోహన్‌కృష్ణ, మన్నూరు సిఐ పుల్లయ్య, నందలూరు ఎస్ఐ మైనుద్దీన్, మన్నూరు, పుల్లంపేట, పెనగలూరు ఎస్ఐలు, ఎఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగళ్ళు బైపాస్‌రోడ్డుకు మోక్షం

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త:

తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని ముఖ్య కూడలి ప్రాంతం, రద్దీ అయిన అంగళ్ళు బైపాస్‌రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అంగళ్ళు శివార్లలో నాలుగులైన్ల రోడ్డుగా మారబోతోంది. కదిరిరోడ్డులోని అంగళ్ళకు రెండు కిలోమీటర్ల దూరంలో దొమ్మన్నబావినుంచి ప్రారంభమై జివిఐసి కళాశాల పక్కన కురబలకోట రోడ్డును(రాయచోటి ఎన్‌హెచ్) కలుపుతూ నాయనివారిపల్లె మీదుగా కనిసానివారిపల్లెను తాకుతూ సిటిఎం రోడ్డు మీదుగా విశ్వం కళాశాల వద్దకు చేరుకొని గౌనివారిపల్లె ద్వారా మదనపల్లెకు సమీపాన తిరుపతి రోడ్డులోని కూడలి వద్దతట్టివారిపల్లె వద్ద చేరుతుంది. రోడ్డు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.480కోట్లు మంజూరు చేసింది. పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు.

రాజ్యాధికారం కోసం పోరాడుదాం

నిమ్మనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:

రాజ్యాధికారంకోసం బిసిలు కలసి కట్టుగా పోరాడాదమని రాష్ట్ర బిసి పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో ఆదివారం జరిగిన బిసి ఆత్మీయ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు 80శాతం ఉండ గా తమకే రాజ్యాధికారం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చలపతి, చిన్నరెడ్డి, నాగరాజు, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బాస్కెట్‌బాల్ క్రీడాకారులు

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:

బాస్కెట్‌బాల్ క్రీడాకారులు మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషాను సమస్యలపై విన్నవించేందుకు వినతి పత్రంతో ఆదివారంకలిశారు. బిటి కళాశాల మైదానంలో ఉన్న బాస్కెట్‌బాల్ గ్రౌండ్ నందు దాదాపు 50మంది క్రీడాకారులు రోజూ ఉదయం, సాయంత్రం బాస్కెట్‌బాల్ ఆడుతారని ప్రస్తుతం గ్రౌండ్‌లో లైటింగ్ లేక అవస్థలుపడుతున్నామన్నారు. మరొక కోర్టును ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. దీనికి ఎమ్మెల్యే త్వరలోనే పిల్లలకు సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. తన వంతుగా సాయం చేస్తానని తెలిపారు.

రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడాలి

కేవి.పల్లె, నవంబరు 20 ప్రభాతవార్తః

పీలేరులోని సీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ కమ్యూనిటీ సరీ ్వస్ ప్రాజెక్టులో భాగంగా ఆదివారం కేవి.పల్లె మండలం నూతన కాలవ గ్రమంలోని రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రయోజనాలు పై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేషావలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తులను మార్కెట్‌కు అనుగుణంగా తమ ఉత్పత్తి పంటలను అమ్ముకోవచ్చున్నారు. సీపీడీ సంస్థ ప్రాజెక్టు మేనేజరు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌పీఓ విధి విధానాలు ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న ఎఫ్‌పీఓల వివరాలు వివరించారు. కార్యక్రమంలో సీఎన్‌ఆర్ కళాశాల విద్యా ర్తులు అశ్వాక, దేవి ప్రియ, మాధవి, మహిత, గీతాంజలి, భానుప్రియ పాల్గొన్నారు.

కార్తీక వన మహోత్సవ కార్యక్రమం

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః

కార్తీకమాసం సందర్భంగా స్తానిక మండలంలోని శివరామపురంలో వెలసిన శ్రీశ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం నందు బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, గణపతిహోమం, పూర్ణాహుతి, మంగళవారతి, శ్రీభ్రమరాంభా సమేత మల్లి కార్జున స్వామి కళ్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పీలేరు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బ్రాహ్మణులు హాజరైనారు. బ్రాహ్మణ సేవాసంఘం ప్రెసిడెంట్ తెనాలి శేషగిరిరావు, ఫణీంద్రశర్మ, వెంకటే శ్వర్లు, మయూర్‌నాథ్‌శర్మ, శ్రీధర్, నాగసురేష్ ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలి

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః

ఆటుపోట్లను ఎదుర్కొని ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న మహిళా సంఘాలు భవిష్యత్తులో వ్యాపార సంఘాలుగా ఎదగాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి అన్నారు. స్థానిక శ్రీశక్తి భవన్‌లో పీలేరు మండల సమాఖ్య సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఆహార ఉత్పత్తుల విభాగంలో వ్యక్తి గత, సంఘాల అభివద్ధి, సంస్థలుగా ఏర్పడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు వివరిం చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజస్, ప్రధానమంత్రిఉపాధి కల్పన పథకం పథకాలు గురించి వివరిం చారు. ఉద్యానశాఖ అధికారి సుకుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలు ఎఫ్‌పీఓలకు కలెక్షన్ సెంటర్, రైపనింగ్ చాంబర్లు మంజూరు చేస్తామని ఆసక్తిగల మహిళలు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యకమ్రంఓల ఏపీఎం పురుషోత్తంరెడ్డి, సీసీలు పాల్గొన్నారు.

కేజ్రీవాల్‌ను పీఎం చేయడమే ధ్యేయం

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్తః

ఆంధ్రరాష్ట్ర యాప్ ఉపాధ్యక్షులు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రఉప్యాక్షులు వెంకటా చలపతి కేజ్రీవాల్‌ను పీఎంగా చేయడమే ధ్యేయం అన్నారు. పీలేరులో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమాశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్నాయని అన్నారు. వారసత్వ రాజకీయ ప్రభుత్వాలు సామాన్యులపై అధిక ధరల భారాన్ని మోపి నడ్డి విరుస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ దేశ వ్యాప్తంగా విస్తరించి కేజ్రీవాల్ పీఎంఅవుతారని జోస్యం చెప్పారు. నరేంద్రమోడీ ప్రాభల్యం ఎక్కువగా ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో సైతం ఆమ్‌ఆద్మీ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. అనంతరం పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఈశ్వరయ్యను ప్రకటించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీయాప్ అధ్యక్షులు ఎం.తిరుమలరెడ్డి మహిళా కన్వీనర్ కళ్యాణి కోఆర్డినేటర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల కార్తీక మాస వనభోజనాలు

వాల్మీకిపురం రూరల్, నవంబరు 20 ప్రభాతవార్తః

పట్టణంలోని ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణశివారు ప్రాంతంలోని బందావన్ గార్డెన్స్‌లో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశేషాలం కరణలో ముస్తాబైన శ్రీవాసవి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ అమ్మవారిని అధిరోహింప చేసి అర్చకుల వేదమంత్రాల మద్య విశేష పూజలతో పాటు హోమాలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమా లుతో పాటు యువతి, యువకుల ఆట పోటీలు నిర్వహించి గెలుపొం దిన విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం పట్టణానికి చెందిన తబ్జుల ఆనంద శెట్టి దంపతులు ప్రతి ఏటా పట్టణంలో శ్రీరామనవమి రోజున ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్య క్రమానికి రూ.1,00,116 లు నగదును విశ్రాంత సైనికుడు లక్ష్మీనారాయణ చేతికి ఉచితంగా అందించారు. కార్యక్రమంలో తబ్జుల సతీష్,రెడ్డెన్న శెట్టి, రామమోహన్, నాగేంద్ర, రాజేష్, ప్రకాష్, హరి, రంగన్న, నరసింహులుశెట్టి, సుదర్శన్, రమేష్ పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ పాదయాత్రను జయప్రదం చేయాలి

వేంపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త

డిసెంబరు 9 నుండి 15వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జమ్మలమడుగు సమీపంలోని కన్యతీర్థం నుండి కడప కలెక్టరేట్ కార్యాలయం వరకు జరిగే ఉక్కు పరిశ్రమ పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలిచంద్ర పిలుపునిచ్చారు. వేంపల్లె లోని ఎస్టీయూ కార్యాలయంలో ఆదివారం జరిగిన పులివెందుల ఏరియా సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర నాయకత్వం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, ఓబుళేసు పాల్గొంటారన్నారు. ఉకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తట్టి లేపే విధంగా పాదయాత్రకు మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్, సీపీఐ ఏరియా కార్యదర్శి బి.వెంకటరాములు, ఏరియా నాయకులు బాష, మురళి, అంజనప్ప, రవి, జకరయ్య, లక్ష్మినారా యణ పాల్గొన్నారు.

మహా పాదయాత్రలో ఆకేపాటిని కలిసిన చిట్వేలి వైసిపి నాయకులు

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాల జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 20వ మహా పాదయాత్రను భక్తులు, అభిమానులు, కార్యకర్తల నడుమ శనివారం తన ఇంటి వద్ద నుంచి ప్రారంభించి తిరుమలకు కాలినడకన చేరుకుంటున్న తనను ఆదివారం రైల్వేకోడూరు శెట్టిగుంట నందు చిట్వేలి మండల వైసిపి నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, కస్తూరి మణిలు కలిసి పలుకరించారు. ఆకేపాటి నిర్వహిస్తున్న భగవంతుని కార్యక్రమం కొనసాగిస్తూ జయప్రదం కావాలని ఆశించారు.

బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ బోదేషావలి

పీలేరు, నవంబరు 20 ప్రభాతవార్త:

బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ బోదేషావలిని సీఐ మోహన్‌రెడ్డి, బిస్మిల్లా ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలిని దుశ్శాలువతో సన్మానించారు. సీఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఏళ్ల వేలలా అందుబాటులో ఉండి ప్రజా సేవకుడిగా ఉంటానని కొనియాడారు. ఏదైనా ప్రమాదలు జరిగినా ముందుండి పోలీసు వారికి సహకరించడం జరుగుతుంది అందువలన అన్న మయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఈసన్మానం చేయడం జరి గింది. కార్య క్రమంలో ఏఎస్సై హేమసుందర్, విజయ్, రమేష్, రమణయ్య అంబులెన్సు డ్రైవర్ రహంతుల్లా పాల్గొన్నారు.

మాస వనభోజ మహోత్సవ కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 20ప్రభాతవార్త:

బలిజ సంఘ నాయకులు ఆదివారం కార్తీమాసం సంద ర్భంగా పోరుమామిళ్ళ చెరువు సమీపాన భైరవ తిప్పపై వెలసిన భైరవ స్వామి సన్నిధిలో వన భోజన కార్యక్రమాన్ని తల పెట్టారు. వనభోజ కార్యక్రమానికి పోరుమామిళ్ళ చెరువు సమీపాన భైరవ తిప్పపై వెలసిన భైరవస్వామి సన్నిధికి చెక్కభజనతో ర్యాలీగా భక్తులు తరలివెళ్లారు. కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం కావ డం తో పలువురు ప్రజలు సర్పంచ్ యనమల సుధాకర్ చేసిన సేవలను అభినందించారు.

అనపగుట్టలోని శ్రీక్రిష్ణఆలయంలో వన భోజనాలు

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:

అనపగుట్టలోని గోవర్ధనగిరిలో వెలసిన శ్రీక్రిష్ణ ఆలయంలో వనభోజనాల మహోత్సవ కార్యక్రమం ఘనంగా ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీక్రిష్ణనికి పెద్దఎత్తున భక్తాదులు, కుటుంబసభ్యులతో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆటల, పోటీలు నిర్వహించి సంతోషంగా గడిపారు. రాబోయే నెలనుంచి ప్రతి పౌర్ణమికి గోవర్ధనగిరిలో గిరిప్రదర్శన ప్రారంభిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కుల వివక్ష నిర్మూలనకు ఏకమవుదాం

సంబేపల్లె.నవంబర్ 20 ప్రభాతవార్త

కుల వివక్ష నిర్మూలనకొరకు ప్రతి ఒక్కరం ఏకమవుదామని కె.వి.పిఎస్‌కో కన్వినర్ వెంకటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి రామాంజులు పేర్కొన్నారు. ఆదివారం దేవపట్లలో కులవివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా మనిషిని మనిషిగా చూడటం లేదని కుల వివక్ష, అంటరానితనం నేటికి దేశంలోను, రాష్ట్రంలోను ప్రత్యక్షంగా పరోక్షంగా ఉందని ఆరోపించారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగానే జస్టీస్ పున్నయ్య కమీషన్‌ను ఏర్పాటు చేసిన ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అనేక సూచనలు చేసిందని పాలక వర్గాలలో వాటిని అమలు చేయలేదని విమర్శించారు.

సంబేపల్లె కెవిపిఎస్ నూతన కమిటి ఎన్నిక:

మండల నూతన కన్వినింగ్ కమిటి కన్వినర్‌గా ఎస్.రామచంద్రకో కన్వినర్ ఆర్.కన్నయ్య కమిటి సభ్యులుగా పెరుమాళ్, దిలీప్, నాగలేస్, అశోక్, రామక్రిష్ణ, రమణ, తదితరులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గ్రీన్ అంబాసిడర్‌లకు వేతనాలు చెల్లించాలి

రాయచోటి.నవంబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలో గ్రీన్ అంబాసిడర్‌లకు పెండింగ్‌లో ఉన్న దాదాపు 10 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని వారు కోరుతున్నారు. పారిశుద్య పనులు చేస్తున్న వీరికి నెల నెలా జీతాలు రాక వీరు చాలా ఇక్కట్లుకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని వీరికి నెల నెలా జీతాలు చెల్లించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆదివారం రాయచోటి ఏఐటియుసి పట్టణ సర్వసభ్య సమావేశంలో తీర్మానించడమైనది. కార్మిక హక్కులు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని కార్మిక చట్టాలను రద్దు చేస్తూ యజమానులు అనుకూలంగా మార్చుకుంటున్నారని వారు ఆరోపించారు. అలాగే ఆశావర్కర్లు గౌరవవేతనం 10వేల నుంచి 26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటరమణ, శ్రీనివాసులు, అచ్యుత్, అబ్దుల్లా, పుల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమదాల బాధితులకు సహాయపడే వారికి పోలీస్‌లచే సన్మానం

సంబేపల్లె.నవంబర్ 20 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల బాధితులకు సకాలంలో సహాయపడి, వారి ప్రాణాలు కాపాడే రెడ్డిబాష, టి.గౌస్‌లను సన్మానించినట్లు సంబేపల్లె ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ తెలిపారు. వరల్డ్ రియంబర్స్ డేలో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు ఇరువురు వ్యక్తులను సన్మానించినట్లు తెలిపారు. వీరు మండలంలో ఎక్కడయినా ప్రమాదాలు జరిగిన వెంటనే పోలీస్ సిబ్బందికి, 108 సిబ్బందికి సమాచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరికయినా ప్రమాదాలు జరిగితే గాయపడ్డా వెంటనే పోలీస్‌లకు, 108 సిబ్బందికి సహాయం చేసి మానవతా దృక్పదంతో ఆదుకోవాలని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

దాతల సేవలు మరువలేనివి

బద్వేలు అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని యావత్తు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన ఆర్యవైశ్య కార్తీక వన భోజన కార్యక్రమానికి తుమ్మలపెంట సురేష్ బాబు లక్ష రూపాయలు, సత్యా టౌన్‌షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు రూ.30 వేలు, యాదాళ్ళ కృష్ణమూర్తి, తులసి నాగరాజ, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, శ్రీరామ్ నాగేశ్వరరావు టీమ్ సభ్యులు రూ.25 వేలు, పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ జూటూరు నాగరాజ రూ.10 వేలు, షణ్ముక గ్రీన్ సిటీ పార్టనర్స్ రూ.10 వేలు, వీడియో, ఫోటోలు ఉచితంగా సహకరించిన నాగేంద్ర స్టూడియో యజమాని మెంటా వెంకట నాగేంద్రతో పాటు, 5116 రూపాయలు అందించిన పలువురు దాతలను ఆర్యవైశ్య కార్తీక వన భోజనం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు కె.వి.సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్ బాబు, పత్తి నాగేంద్ర ప్రసాద్, మదళ్ళపల్లె సునీల్ కుమార్, పబ్బతి చంద్రశేఖర్, చెవుల వెంకటేశ్వర్లు, వల్లంకొండు వెంకట రమణతో పాటు పలువురు సభా ప్రాంగణంలో శాలువా, పూలమాలలతో సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బద్వేలు పట్టణంలోని యావత్తు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరగడానికి కృషి చేసిన పలువురికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జిపిఎస్ పెన్షన్ స్కీం ప్రతిపాదనను తిరస్కరించండి బి యుటిఎఫ్

రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులు యుటిఎఫ్ పెన్షన్ స్కీం ప్రతిపాదనను తిరస్కరించాలని కోరుతూ యుటిఎఫ్ నేతలు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం రాజంపేటలో ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి బ్యానర్లు చేత పట్టుకొని ప్రచారం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ నేడు మాటమార్చి జిపిఎస్ పెన్షన్ స్కీం అమలు చేసేందుకు ప్రతిపాదనను తీసుకువచ్చిందన్నారు. ప్రతిఒక్కరూ పాత పెన్షన్ స్కీం అమలు చేసేంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్‌రాజు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమణమూర్తి, రాజంపేట మండల అధ్యక్షుడు రమణయ్య, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, వినోద్‌కుమార్, సతీష్, వీరయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్న జగన్ : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హతల ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పొద్దుటూరు మండలం నంగనూరు పల్లె గ్రామంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాలం తులసమ్మ శంకర్ యాదవ్ ఎంపీటీసీ క్రిష్టి పాటి సంధ్య మంజునాథశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పట్ల సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి కరంగా ఉన్నారని, ఏ గడపకు వెళ్లినా తమను ఆప్యాయంగా పలుక రిస్తు న్నారన్నారు. తన దృష్టికి తెచ్చిన సమస్య లపై స్పందిస్తూ గ్రామంలో కాలువలు, రోడ్లు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ సుబ్బ రామయ్య, రజక సంఘం అధ్యక్షులు పన్నీటి కాశయ్య, భైరగాని నడిపి గురప్ప, వెంకటరమణ, బాలయ్య, ంజు, చాపాడు మనోహర్, భాస్కర్, పక్కిరిగాల సుబ్బరాయుడు, చపాటి, వీర య్య, పెద్ద రామయ్య, పక్కిరిగాళ్ళ రెండో సుబ్బరాయుడు, ఓబులేసు పాల్గొన్నారు.

బి.సి. హాస్టల్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

కడప, నవంబర్ 20 ప్రభాతవార్త :

కండ్ల కలక వ్యాధి బి.సి.హాస్టల్ ప్రకాష్‌నగర్‌లో ఉన్నదన్న విషయం తెలిసిన వెంటనే కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలోని మెడికల్ బృందం సందర్శించి 163 విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అందులో 7గురు విద్యార్థులకు కండ్ల కలక ఉన్నదని గుర్తించారు. వారికి చికిత్స చేసి వారిని ప్రత్యేక గదిని కేటాయించి వారికి సమయం ప్రకారం మందులు వాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు కోరారు. మిగతా విద్యార

బంగారు, సిల్వర్ మెడల్స్‌లతో విజయకేతనం

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:

జాతీయ కరాటే పోటీల్లో మదనపల్లె యూత్ క్లబ్ కరాటే విద్యార్థులు బంగారు, సిల్వర్ పతకాలతో విజయదుందుబీ మోగించారు. ఈ సందర్భంగా కరాటేక్లబ్ నిర్వాహకులు ఏఆర్.సురేష్ మాట్లాడుతూ ఈనెల 13న తమిళనాడు రాష్ట్రం కొయంబత్తూరులో జరిగిన కరాటే ఛాంపియన్స్ పోటీల్లో మదనపల్లె నుంచి 15మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనగా 8బంగారు పతకాలు, 5 సిల్వర్ పతకాలు, 2బ్రౌన్స్ పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మలేషియా గ్రాండ్ మాస్టర్ అనంతన్ చేతుల మీదుగా పతకాలు, ప్రసంశాపత్రాలు అందజేసినట్లు తెలిపారు. పతకాలు సాధిం చిన విద్యార్థులను మాస్టర్ ఏఆర్.సురేష్‌తోపాటు కోచ్ మణిసాయిలు అభినందిం చారు. ఈ పోటీల్లో ఈజిప్టు, నేపాల్, ఏపి, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలనుంచి విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. స్వర్ణపతకం సాధించిన విద్యార్థులు టి.మహేశ్వరి, జి.గిరిష్మా, ఎస్.మహమ్మద్ఇమాన్, వై.విశిష్ట సాయి, బి.శాంతన్,జెట్లిగుండ్ల నిహాల్‌రెడి , ప్రజ్వల్‌రాయల్, మిగతా విద్యార్థులు రజిత,స్వర్ణ పతకాలు గెలుపొందారు.

సీతాఫలాలకు గడ్డుకాలం

అదునుకు వర్షాలు లేక ఎండుతున్న చెట్లు
ఉపాధిలేక ఊసూరుమంటున్న కూలీలు

రామసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త:

ప్రతి ఏడాది సెప్టెంబర్‌నుంచి డిసెం బర్ వరకు సీతాఫలాలు ఎక్కడ చూసినా దర్శనమిచ్చేవి. ఇప్పుడు వాటికి కూడా గడ్డుకాలమేనని చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు బాగాపడి పంట దిగు బడి బాగా వస్తే వందలాది కటుంబాలు ఉపాధి కల్పించుకొని జీవించేవారు. ఇప్పుడు ఉపాధి లేక కూలీలు ఉసూరుమంటు ఉపాధిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతాఫలాలను రామసముద్రం నుంచి మదనపల్లె మార్కెట్‌ఉ తీసుకెలుతుంటారు. ఈ ఫ్రూట్స్ మండీలలో ఆగస్టు మొదలుకొని జనవరి వరకు రాత్రింబవళ్ళు పక్వానికి వచ్చిన సీతాఫలాలతో పాటు పండ్లు కూడా ఇక్కడ దొరుకుతాయి. పడమటి మండలాల్లో మదనపల్లె, తంబళ్ళపల్లె, కురబలకోట, అంగళ్ళు, బి.కొత్తకోట గ్రామాల్లోనే కాకుండా రామసముద్రం మండలంలోని అటవీప్రాంతం, మదనపల్లె నుంచి రామసముద్రం రోడ్డులోని గుట్టప్రాంతాల్లో, చెంబకూరు, అటు కర్నాటక బార్డర్ వద్ద నుంచి సీతాఫలాలను మారె ్కటక్‌కు తీసుకువచ్చి కూలీలు విక్రయాలు చేస్తుం టారు. అలాంటిది ఇప్పుడు మార్కెట్‌లో వున్న దుఖానాలలో ఒకటి లేదా రెండు గంపలు మాత్రమే దర్శనమిస్తూ పలువురిని ఆశ్చార్యానికి గురిచేస్తోంది. వర్షాలు బాగాపడినా అదునుకు పడకపోవడంతో కాపుసరిగ్గా కాయలేదని చెప్పవచ్చు. సుమారు మండీలలో వందలాది గంపలు అమ్ముడుబోతూ ఇటు కూలీలకు ఉపా ధి, వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తుండేవి. ప్రస్తుతం బోర్లు దగ్గర నీళ్ళు పారుదల వుండే వ్యవసాయ బోర్లు వద్దనుండీ మాత్రమే ఈ సీతాఫలాలు వస్తున్నాయని అది కూడా అరకొరేనని వ్యాపారులు అంటున్నారు.

నేడు తవళం శివాలయంలో కుంబాభిషేకం

నిమ్మనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:

కార్తీకమాసంలో ఎంతో పవిత్రతలో కూడిన నాలుగవ సోమవారం తవళం శివాలయంలో మహా కుంబాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ తాత్కాలిక ఛైర్మెన్ గోపాల్ తెలిపారు. మహిమా న్నిత్యమైన శివకేశవునికి ప్రీతీకరమైన కార్తీక మాసం లో స్నాన, దాన, జపాలు, పూజలు, ఉప వాస వత్రాలు, దీపాలు వెలిగించడం, వన వంటిని చేయడం వల్ల జన్మ జన్మల పాపాలు అంత రించి పుణ్య ఫలాలు లభిస్తాయి. ఈ మాసంలో శుద్ధ సమ యం నుంచే త్రేతాయుగం ప్రారంభమైందని పురాణాలు తెలుపుతున్నాయి. అంతటి మహిమలు కలిగిన తవళం శివాలయంలో నేడు కుంభాబిషేకం నిర్వ హిస్తున్నట్లు ఆలయ తాత్కాలిక ఛైర్మెన్ తెలిపారు. మండలంలోని భక్తాదులు కాక పలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చు భక్తాదులు ఈ కుంబాభిషేకంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

అల్యూమినీ సమావేశాన్ని విజయంతం చేయండి

మదనపల్లెక్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త:

మదనపల్లెలోని జవహర్‌నవోదయ విద్యాలయం అల్యూమిని సమావేశం డిసెంబర్ 4న నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అల్యూమిని సభ్యులు జేఎన్‌వి జనార్దన్, ధనుంజయ, సంయుక్త ప్రకటనలో తెలిపారు. వలసపల్లె వద్ద ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో చదివిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

యోగాల్లో బిట్ట మిట్స్ విద్యార్థి

కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త:

యోగాసనాల్లో మిట్స్ విద్యార్తి ప్రతిభ కనపరి చాడు. మిట్స్ కళాశాలలో బిటెక్ త్రిబుల్‌ఈ చదువు తున్న అరవింద్ రాష్ట్ర యోగాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపి వారు నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనపరిచాడు. ఇటీవల విశాఖపట్టణం జిల్లా బీముని పట్టణంలోని సెయింట్ ఆన్ ఎయిడెడ్ హైస్కూల్ లో జరిగిన 47వ ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్ 2020-22లో తృతీయ స్థానంలో నిలిచాడు. ఈ విద్యార్థికి జ్ఞాపికలను, ప్రసంశాపత్రాలు, మడల్స్‌ను అందజేశారు. ప్రతిభ కనపరచిన ఈ విద్యార్థిని మిట్స్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఈడి కీర్తి నాదేళ్ళ, పీడి దామోదర్‌లు అభినందించారు.

కుమారిడితో వివాహిత అదృశ్యం

కలికిరి, నవంబర్ 20 ప్రభాతవార్త:

కలికిరి పంచాయితీ ఇందిరమ్మ కాలనీలో నివా సం ఉంటున్న వివాహిత ఎం.సావిత్రి(30) కుమారుడు పార్థు(7) అదృశ్యమైనట్లు భర్త నరేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సావిత్రి సైనిక్ స్కూల్‌లో కాంట్రాక్టు పద్ధతిపై విధులు నిర్వహి స్తొంది. ఈనెల 16న తన ఇంటినుంచి తన కుమా రుడు పార్థును తీసుకొని బయట వెళ్ళిన భార్య ఇంతవరకు కుమారుడు ఆచూసికనపడలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఏఎస్ఐ మహబూబ్‌బాషా ఎస్ఐ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి హ్యాండ్‌వాష్ స్టేషన్లు

మదనపల్లెక్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త:

మదనపల్లె జిల్లా ఆసుపత్రికి ఆది వారం10 హ్యాండ్ వాష్ స్టేషన్లు వచ్చినట్లు ప్రభు త్వాసుపత్రికి సూపరిండెంట్ డాక్టర్ ఆంజినేయులు, ఆర్ఎంఓ డాక్టర్ దివాకర్ తెలిపారు. నీటిట్యాంకు శానిటైజర్ కలిపి ఉన్న ఈ ట్యాంకు ద్వారా కాలితో తొక్కడం శానిటైజర్, మరోవైపు నీరు వస్తుం దని దీని వల్ల వైరస్ లోడు తగ్గించే వీలుంటుందని ఆయన పేర్కొన్నారు. వీటిని అన్ని వార్డుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులు వాటిని పంపినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు.

ప్రభుత్వం నృత్యం, క్రీడలను ప్రోత్సహిస్తోంది

కడప కార్పొరేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:

దేశ ప్రధాని నరేంద్ర మోదీ కళ నృత్యంలో క్రీడలను కూడా అంతర్భాగం చేయడం గొప్ప విషయమని ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు, ఏపీ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు జల్లి మధుసూదన్, సెక్రటరీ సురేంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు వై.హరీష్‌లు అభిప్రాయపడ్డారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు, నృత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆదివారం స్థానిక హరిత హోటల్‌లో జిల్లా నృత్య పోటీలు జరిగాయి. కడప అన్నమయ్య జిల్లాల నుంచి వచ్చిన బృందాలు నృత్య ప్రదర్శ నలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో జరగనున్న ఒలింపిక్స్ పోటీలలో కడప జిల్లా విద్యార్థులు పాల్గొని విజయాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జల్లి మధుసూదన్, సెక్రటరీ సురేంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు వై.హరీ, ట్రెజరర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నృత్య పోటీ లు పులివెందులలో జరుగుతున్నాయని తెలిపారు. డిసెంబరు 27, 28, 29 తేదీల్లో జాతీయస్థాయి నృత్య పోటీలు తిరుపతిలో జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీదుర్గా గ్రూప్ ఛైర్మన్ దుర్గాప్రసాద్, దేవిరెడ్డి ఆదిత్య, ఏటీఎం చంద్రశేఖర్‌రాజు, సిస్టర్ స్వప్న, ఏపీ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఉపా ధ్యక్షులు రాణాప్రతాప్, శర్వాన్, సెక్రటరీ జీఎస్ సూర్య, గౌరవాధ్యక్షులు రఘు నాథ్, కడప సెక్రటరీ రాజా, నానిమాస్టర్, సుభాన్‌బాషా, సుబ్బారెడ్డి, ఆర్‌వీ రమణ, మాస్టర్‌అహ్మద్, షఫీ, తోటకృష్ణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్‌సీఆర్‌పీఎస్ జిల్లా నూతన కమిటీ నియామకం

కడప కార్పొరేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:

షెడ్యూల్డ్ కులాల హక్కుల పరి రక్షణ సంస్థ వైఎస్ఆర్ కడప జిల్లా నూత న కమిటీని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు నియమించారు. ఆదివారం కడప నగరంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కడప జిల్లా సమావేశం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు చెన్న కేశవరావు డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గాలపై దాడులు జరుగుతున్నాయని, వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎస్సీలను పథకాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఎస్సీల హక్కులను పరిరక్షించి వారి అభివృద్ధికి కృషి చేసేందుకు కడప జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. జిల్లా అధ్యక్షులు ఇంజేటి నాగయ్య, ఉపాధ్యక్షులు పెంచలయ్య, సుబ్బరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జాయింట్ కార్యదర్శులు కొండ య్య, సుబ్బరాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఈశ్వరయ్య, జిల్లా ఎడ్యుకేషనల్ కార్యదర్శి ఈశ్వరయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి రాజేష్, జిల్లా కోశాధి కారి నాగేష్‌ను ఎన్నుకున్నారు.

ఐక్యతతో ముందుకెళితే ఏదైనా సాధిస్తాం

కార్తీక వన భోజనంలో అడా ఛైర్మెన్ గురుమోహన్

బద్వేలు, నవంబరు 20 ప్రభాతవార్త :

ఐక్యతతో ముందుకెళితే ఏదైనా సాధించే బలం కులానికి ఉంటుందని అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథా రిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ అన్నారు. ఆదివారం స్థానిక ఏపీ టూరి జంలో జరిగిన బలియ కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకునేందుకు సమిష్టి గా కృషి చేయాలని వారు కోరారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పాటు పడాలని వివరించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తుమ్మిశెట్టి వెంకట సుబ్బ య్య, రాగిమాను ప్రతాప్‌కుమార్, నారాయణస్వామి, పెరుగు వెంకటయ్య, రాంబాబు, నానబాల వెంకటేశ్వర్లు, కంబాల బుజ్జి, మువ్వా నరసిం హులు, రవి శంకర్, ఆవుల శ్రీను, కుప్పాల వెంకటరమణ, మాజీ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, కొమ్ము సుబ్బన్న, వెంకటరమణ, ఉపాధ్యా యులు వెంకట్, కుప్పాల శ్రీరాములు, మురళి, అగ్రహారం వెంకటసుబ్బయ్య, బాలనరసింహులు, బుజ్జి, వెంకటసుబ్బయ్య, పిఆర్‌పి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : బలిజ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొంకల వెంకట రమణ, సెక్రటరీగా కొర్రపాటి సురేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీని బలిజ సంఘం నాయకులు సన్మానించారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం వరం

జబర్దస్త్ కమెడియన్స్ టీమ్

గోపవరం,నవంబర్ 20 ప్రభాతవార్త;

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం తమకు వరంలాంటిదని జబర్దస్త్ కమెడియన్స్ చిట్టిబాబు, లేడీ గెటప్ కృష్ణ, దుర్గారావులు సంయుక్తంగా పేర్కొన్నారు. మండలంలోని వల్లెరవారి పల్లె గ్రామ శివార్లలో వెలసిన మహిమాణ్విత శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆదివారం దర్శించుకోని తీర్ద ప్రసాదాలను శ్వీకరంచారు.అనంతరం వారు మాట్లా డుతూ ఎన్నాళ్ళగానో శ్రీ స్వామివారిని దర్శించుకోవాలన్న కోర్కె నేడు నిరవేరిం దన్నారు.అనంతరం ఆలయ పూజారి పెంచలయ్య ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దరి శించుకొన్న వారు ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సుబ్బరాజ, పెంచలయ్య, మధుసూదన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాలికను వేధించిన యువకుడు అరెస్ట్

తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

ప్రేమించాలని ఓ బాలిక వెంటపడి వేధించి ఆమె మృతికి కారణమైన యువ కుడిని ఆదివారం తంబళ్లపల్లె పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచా యతీ కొత్తపల్లికి చెందిన రమణా రెడ్డి కుమార్తె అపర్ణ మదనపల్లెలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ 2వ సంవత్సరం చదివేది. అప్పట్లో అదే పంచాయతీకి చెందిన గణేష్‌రెడ్డి అపర్ణను ప్రేమించాలని వెంటపడి వేధించేవాడు. ఈ విషయమై అప్పట్లోనే మదనపల్లె పోలీసు స్టేషన్‌లో గణేష్‌రెడ్డిపై ఫిర్యాదులు సైతం ఇచ్చారు. ఒక మారు వేధింపులు తాళలేక మదనపల్లిలో బాలిక ఆత్మహత్యకు పాల్పడి అనంతరం తిరుపతిలో చికిత్స పొందింది. అయినా అపర్ణపై గణేష్‌రెడ్డి వేధిం పులు మానుకోలేదు. ఇటీ వల వేధింపులు ఎక్కువ కావడంతో ఈనెల 8వ తేదీన ఇంట్లోనే తన చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయమై అపర్ణ సోదరుడు అర్జున్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి విచారణ చేశారు. గణేష్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై శోభారాణి తెలిపారు.

కడప నగర శివారులోని శిల్పారామంలో ఆదివారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో నృత్యం చేస్తున్న చిన్నారులు.

బదిలీల షెడ్యూల్ విడుదల చేయండి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌బాబు మాట్లాడుతూ అన్ని శాఖల మాదిరిగానే ఉపాధ్యా యులకు బదిలీలు నిర్వహించాలని కోరారు. 8ఏళ్ల లాంగ్ స్టాండింగ్‌గా బదిలీలకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన జరిగినందున సొంత జిల్లాలకు వెళ్లుటకు అవకాశం కల్పించాలని కోరారు. అన్నమయ్య జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలీఖాన్, చంగలరెడ్డి మాట్లాడుతూ బదిలీలు పరంగా ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్య నిర్వహణ సమితి సభ్యులు ఈశ్వరచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం

కడప ఏడురోడ్లు, నవంబరు 20, ప్రభాతవార్త:

నగరంలోని 31వ డివిజన్ బ్రాహ్మణ వీధిలో డివిజన్ కార్పొరేటర్ అజ్మతుల్లా, రెహమాన్ ఎడ్యుకేషనల్ హెల్త్‌ఫేర్ డెవ లప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు కుతు బుద్దీన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు న్యూరో డా.నవీన్ ప్రసాద్, గ్యాస్ట్రో, పీడియా ట్రిక్ డా.రవికుమార్‌రెడ్డి, జనరల్ మెడిసిన్ షేక్ రబ్బాని, జనరల్ సర్జన్ కృష్ణ కిశోర్‌రెడ్డి, ఈఎన్‌టీ పెంచలయ్య, ఆర్తోపెడిక్ శావన్‌రెడ్డి, కార్డియాలజీ నవీన్ అహ్మద్, గౌనిక్ డా.శ్వేతారెడ్డి, అస్తమాల్ డా.సుష్మ చికిత్సలు అందించారు. రక్త దాన శిబిరాన్ని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కడప నగర మేయర్ సురేష్ బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర జిల్లా నగర నాయ కులు రామలక్ష్మణ రెడ్డి, ఎల్లారెడ్డి, పీవీ రమణ, నారపరెడ్డి సుబ్బారెడ్డి, షఫీ, ఉమర్, తోటకృష్ణా, నయీం అహ్మద్‌బాషా, సాహెబ్, చక్రధర్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు

పెండ్లిమర్రి, నవంబరు 20, ప్రభాతవార్త:

మండలంలోని కొండూరు గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తెలిపారు. కార్య క్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుంటారని, ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించడం జరుగు తుందన్నారు. సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల నాయ ్సలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలని తెలిపారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

వైవీయూ నవంబర్ 20, ప్రభాతవార్త

సమాజం ప్రగతి ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయు లకు సముచిత స్థానం కల్పించిన సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని యోగి వేమన యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కృష్ణారెడ్డి తెలిపారు. ఇంటర్నేషనల్ ఫౌండేషన్, యూనివర్సిటీ సైకాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సివి రామన్ సైన్స్ బ్లాక్‌లో నిర్వహించిన జిల్లాల ఉపాధ్యాయుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్పందన ఈదా ఫౌండేషన్ ఆవిర్భావం గురించి తెలుసు కున్నప్పుడు తన హృదయం బరువు ఎక్కిందని తెలిపారు. ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ డాక్టర్ ఈదా శామ్యూల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా దృక్ప థంలో, సమాజంలోని అన్ని వర్గాల్లోనూ మార్పు తీసుకురావడం కోసం సంస్థ ఆధ్వ ర్యంలో 12 రకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ లాజర్, డాక్టర్ లలిత, ఫౌండేషన్ జాతీయ కోర్ కమిటీ ఉపాధ్యక్షులు కిషోర్ కుమార్, కార్యదర్శి కృష్ణ భరత్, జాతీయ కార్యదర్శి మాదా చిరంజీవి, ఫౌండేషన్ కడప జిల్లా కమిటీ అధ్యక్షులు పవన్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ గౌతమిరెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షులు విజయ భాస్కర్, అనంతపురం జిల్లా కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీనగరేశ్వర స్వామి రుద్రాభిషేకం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త

యర్రగుంట్ల రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉద్యానవనమునందు ఆదివారం శ్రీ పార్వతీదేవి సమేత శ్రీ నగరే శ్వర స్వామి వారి ప్రీతికై మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, తదుపరి అమ్మ వారికి 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే అష్టోత్తర శతనామార్చన ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల, సూచనల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ రుద్రాభిషేకం చేసిన రుద్రాక్షలు ధరిం చిన వారికి సకల శుభాలు కలుగుతాయని వివరించారు.

ప్రభుత్వ విద్యా రంగానికి మేలు చేస్తాం

కడప కార్పొరేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానంలో ఉపాధ్యాయులు రాకూడదనే ఆలోచనల తో ప్రభుత్వం ఉంది. ఇది సరైన విధానం కాదు. శాసనమండలిలో ఉపాధ్యాయులు ఉండగలిగితేనే ప్రభుత్వ విద్యారంగానికి మేలు జరుగుతుందని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెలల్సీ అభ్యర్థి డి.రామశేషయ్య అభిప్రాయపడ్డారు. ఆదివారం విలేకరుల సమావేశంలో రామ శేషయ్య మాట్లాడుతూ ధనవంతులు, పెట్టుబడిదారులు, పెత్తందారులు ఎమ్మెల్సీ లుగా ఉంటున్నారని విమర్శించారు. అభ్యుదయ, ఉపాధ్యాయ, బహుజనులు కోరుకున్న విదంగా నేను ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో ఉంటున్నానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, విద్యావంతులకు ఉపయోగపడే కార్యక్రమా లు చేపడతానని చెప్పారు. అధ్యాపక, ఉపాధ్యాయ, మేధావులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పల్లం రామ చంద్ర, జిల్లా అధ్యక్షులు జ్యోతి రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.హరి కొండయ్య, రాజయ్య, రామాంజనేయులు, భాస్కర్, రఘురామయ్య, గోపీకృష్ణ పాల్గొన్నారు.

బలిజల అభివృద్ధికి కృషి

కడప కార్పొరేషన్, నవంబరు 20, ప్రభాతవార్త:

బలిజల కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని బలిజ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొవ్వూరు మస్తాన్, గౌరవ అధ్య క్షులు పుట్టా సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. ఆదివారం రామచంద్రయ్య కాలనీ సుబ్ర మణ్యం స్వామి దేవస్థానంలో బలిజ సామాజిక కుటుంబాల కార్తీక మాస వన భోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు కొవ్వూరు వెంకట సుబ్బయ్య, సమ్మెట సత్యనారాయణ, పసుపులేటి వీరభద్రయ్య, కొండయ్య, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, దామో దర్, గౌరీశంకర్, బాస్ జిల్లా అధ్యక్షులు దాసరిశివప్రసాద్, నాయకులు చెన్నంశెట్టి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

పెద్దేరు ప్రాజెక్టులో పర్యాటకుల సందడి

తంబళ్లపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం జంజూరపేట పంచాయతీలోని పెద్దేరు ప్రాజెక్టుకు ఆది వారం పెద్దఎత్తున పర్యాటకులు వెళ్లారు. ప్రాజెక్టు కింద భాగంలో నిర్మించిన పార్కు ల్లో పర్యాటకులు మరికొందరు భక్తులు ఉదయం మల్లయ్యకొండ మహాశివుని దర్శించుకున్నారు. మల్లయ్యకొండ అభివృద్ధితో పాటు పెద్దేరు ప్రాజెక్టు పార్కుల అభివృద్ధి చేపట్టిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సేవలను పర్యాటకులు కొనియాడారు.

'గురు స్పందన' అవార్డు అందుకున్న మాదన విజయకుమార్

బద్వేలు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త :

స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (ఎస్ఈఐఎఫ్) వారిచే బద్వేలుకు చెందిన మాదన విజయకుమార్ "గురు స్పందన"-2022 అవార్డు అందుకున్నా రు. ఆదివారం కడపలోని యోగివేమన విశ్వవిద్యాలయంలో స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన "ది ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ ఈదా ఎడ్యుకేషన్ బిగెస

గ్రామాలలో సామాజిక వివక్షతను అరికట్టాలి

బద్వేలు రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త :

గ్రామాలలో బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను, సామాజిక వివక్షతలను అరికట్టాలని బద్వేలు రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్‌కు పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి, బద్వేలు ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, జాతీయ బీసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణయ్య యాదవ్ కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా నేటికీ జనాభాలో 80 శాతం ఉన్న బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు వృత్తిదారులై గ్రామాలలోని ప్రజలందరికీ సేవలందిస్తున్న వారిపైన ఆధిపత్య వర్గాలైన అగ్ర కులాల వారు కుల దూషణలు, దౌర్జన్యాలు, దాడులు, అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతూ ఆత్మగౌరవంతో ప్రశాంతంగా జీవించడానికి విఘాతం కలిగిస్తున్న వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. తదనంతరం ఎస్ఐ చంద్రశేఖర్‌ను బీసీ సంఘం నాయకులు దుశ్శాలువా, పూలగుచ్చాలతో సత్కరించి, సమస్యలను వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు అన్వర్ బాష, మస్తానయ్య, మహమ్మద్ అలీ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహబూబ్ సాహెబ్, పూలే ఆశయ సాధన సమితి సభ్యులు శ్రీనివాసులు, రాజగోపాలయ్య, వడ్డెర సంఘం నాయకులు జయరాములుతో పాటు పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన భోజనాలు

బద్వేలు అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త :

రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్తీక మాసం పవిత్రత గురించి అతిథులు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఆర్‌టిఐ కమీషనర్ కాకర్ల చెన్నారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ కార్తీక మాసంలో దీక్షలు, మాలాదారులు నదీ స్నానాలు కార్తీక మాసంలో ప్రధానంగా ఉంటాయని తెలుపుతూ పెద్ద రెడ్లు పిల్లలకు విద్యలో తోడ్పాటునివ్వమని, విద్య వలన వికాసం కలుగుతుందని తెలిపారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవా సంఘం రాబోవు రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందాలని పేర్కొన్నారు. డా॥ దాది రెడ్డి నాగ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ మన బిడ్డలకు విలువల గురించి తెలియజేసి వారిని సేవా భావాల వైపు మరల్చాలని పేర్కొన్నారు. అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఐక్యత వలన అభివృద్ధి సాధిస్తామని తెలియజేశారు. జిల్లా విశ్రాంత ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా॥ దేశాయి మార్కారెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖలు పెట్టి సంఘాన్ని బలోపేతం చేసి పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని తెలిపారు.కార్యక్రమంలో ఓసి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కందనూరు వెంకట సుబ్బారెడ్డి, డా॥ మీనాక్షిరెడ్డి, దప్పిలి శైలేంద్ర రెడ్డి, నిర్మలదేవి, హెచ్ఎం గాజులపల్లె వెంకట సుబ్బారెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి, జమ్మన వేణుగోపాల్ రెడ్డి, పెద్దిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి, భూమిరెడ్డి నారాయణరెడ్డి, పి.వి.కృష్ణారెడ్డి, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, కాకర్ల నరసింహారెడ్డి, నాగేండ్ల వెంకట సుబ్బారెడ్డి, చవ్వా వెంకటరామ రెడ్డి, బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కుడమాల సూరారెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి, గంగసాని జయసుబ్బారెడ్డి, ఎం.మునిరెడ్డి, దయానందరెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కారం

వేంపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త :

వడియరాజులందరు ఐకమత్యంతో ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని కుల గురువు ఇమిడి సిద్దేశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడియరాజుల కుల గురువు ఇమిడి సిద్దేశ్వరయ్య, మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్‌లు హాజరయ్యారు. దాదాపు 200మంది వడియరాజుల మహిళలు కలశాలతో శ్రీరామ్‌నగర్ నుండి నాలుగురోడ్ల కూడలి మీదుగా కడపరోడ్డు, గాండ్లవీధి, మెయిన్‌బజార్, గాంధీరోడ్డు, తదితర వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గండిరోడ్డులో కార్తీకమాస వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ఐక్యతతో ఉన్నప్పుడే రాజకీయ పదవుల్లో కానీ, పార్టీలో కానీ ఉన్నత స్థాయిలో ఉండే అవకాశం ఉందన్నారు. సమిష్టిగా కృషి చేస్తే దేన్నైనా సాధించవచ్చునని తెలిపారు. త్వరలోనే వేంపల్లెలో వడ్డెర సంఘ సభ్యులను ఎన్నుకుంటామని తెలిపారు.

మాజీ ఉపరాష్ట్రపతి చేతులుమీదుగా రైతు నేస్తం అవార్డు అందుకున్న శ్రీదేవి

రామాపురం.నవంబర్ 20 ప్రభాతవార్త

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులు మీదుగా రైతు నేస్తం అవార్డు అందుకున్న దూరం శ్రీదేవిని ఆదివారం ఘనంగా సన్మానించారు. రైతు నేస్తం 18వ వార్షికోత్సవం సందర్భంగా వ్యవసాయ రంగానికి జీవితాంతం సేవలందించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వర్గీయ పద్మ శ్రీ డా.ఐవి సుబ్బారావు పేరిట రైతు నేస్తం పురస్కారాలు వ్యవసాయ అనుబంద రంగాలలో విశేష ప్రతిభ కనపరిచిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులు, అగ్రి జర్నలిస్టులను అవార్డులతో ఘనంగా 2022 నవంబర్ 20వ తేదీ ఆదివారం గోపాల్ భాయ్ సంతారియా చే వ్యవస్థాపకులు బన్సీగిర్ గోశాల గోకుపామృతంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి తర్వాత 11 గంటల నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్, ముచ్చింతల్, శంషాబాద్ మండలం హైదరాబాద్ నందు రైతు నేస్తం అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ముప్పవరపు ఫౌండేషన్ మరియు రైతు నేస్తంలు సంయుక్త నిర్వహణలో నిర్వహించారు. రైతునేస్తంకు శాస్త్రవేత్తలు, రైతులు, విస్తరణ అధికారులు, వ్యవసాయ జర్నలిస్టులు నుంచి అనూహ్య స్పందన లభించింది. ఇందులో రైతునేస్తం పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు.

పోలీసు వ్యవస్థను కించపరిచేలా వ్యాఖ్యలు దుర్మార్గం

చట్టం ఎవరి చుట్టం కాదు.. బత్యాల వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మేడా ధ్వజం

రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ అధినేత మెప్పు కోసం రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు పోలీసు వ్యవస్థపై దుర్మార్గంగా మాట్లాడడం శోచనీయమని, చట్టం ఎవరి చుట్టం కాదని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బత్యాల వ్యాఖ్యలపై మేడా మండిపడ్డారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయాలో సీనియర్ నేతగా ఉండి బత్యాల పోలీసులను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమన్నారు. పోలీసు వ్యవస్థ మనోధైర్యం దెబ్బతీసేలా మాట్లాడారన్నారు. కోర్టులో పోలీసులపై అబద్దాలు చెప్పాలనడం బత్యాల బరితెగింపుకు నిదర్శనమని విరుచుకుపడ్డారు. అబద్దాలు చెప్పే విషయంలో పెద్ద మనుషు చేసుకోవాలని సలహా ఇవ్వడం బత్యాలకు తగదున్నారు. గతంలో రైల్వేకోడూరు పోలీసులపై కూడ ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. కోర్టులో అబద్దాలు చెప్పినంత మాత్రాన న్యాయమూర్తి నమ్ముతారనుకోవడం అవి వేకమన్నారు. ఈ సందర్భంగా పోలీసులతో పాటు అధికారులకు తమ మద్ధతు ఎప్పుడూ ఉంటుందన్నారు.

అభివృద్ధి పనుల నిర్వహణలో జాగ్రత్తలు చేపట్టండి

పులివెందుల, నవంబరు 20, ప్రభాతవార్త :

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులలో తగినన్ని జాగ్రత్తలు పాటించి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పనులు నిర్వహించాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డితో కలిసి ఆయన ఆదివాం స్థానిక చెన్నారెడ్డి కాలనీలో పర్యటించి అక్కడ ఉన్న ఒక స్థల సమస్యలను అధికారులతో కలిసి పరిష్కరించారు. తరువాత మార్కెట్‌యార్డు పక్కన నీటి సరఫరా పైపులైనుపై మట్టిపెల్లలు పడిన ప్రాంతాన్ని పరిశీలించి నీటి సరఫరా పైపులైనులను చూసుకుని వాటికి ఎటువంటి డ్యామేజ్ కాకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ గుర్రప్పయాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

వృషభాచలేశ్వరుడికి వెండి ఆభరణాల వితరణ

వేంపల్లె, నవంబరు 20, ప్రభాతవార్త :

వేంపల్లెలో వెలసిన శ్రీ లక్ష్మి వృషభాలేశ్వరస్వామికి 320 గ్రాముల వెండితో కంఠాభరణం, హృదయలక్ష్మి ఆభరణాలను వితరణగా ఇచ్చారు. ప్రొద్దుటూరుకు చెందిన సోమా శ్రీరాములు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం వెండి ఆభరణాలను ఆలయ ఛైర్మన్ కురాకుల వెంకటేష్, ఆలయ ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్, పాలక మండలి సభ్యులు పుల్లగూర అరవింద్‌లకు అందించారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సత్కరించారు.

ఐక్యతతో బలిజల అభివృద్ధి సాధ్యం

లక్కిరెడ్డిపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త

ఐక్యతతోనే బలిజల అభివృద్ధి సాధ్యమని టీటీడీ మాజీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు, టీడీపి రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం రవీంద్ర నగర్‌లో నవ్యాంధ్ర బలిజ సంఘం లక్కిరెడ్డిపల్లె వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరు ఇరువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారితో పాటు బలిజవర్గం అభివృద్ధిలో మాత్రమే ఉందని బలిజలంతా ఐక్యతతో పోరాటం చేసి సంపాదించుకోవాలని వారన్నారు. బలిజలు చాలా మంది ఆర్థిక సామాజికంగా వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. రాజకీయరంగంలో బలిజ సంఘం సహాయ సహకారాలు అందించాలన్నారు. బలిజల రాజకీయ ఎదుగుదల కోసం సంఘం సంఘం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి రాధాకృష్ణ, నారాయణ, శివ, నర్సింగ్ కాలేజ్ మన్నూరు భాస్కర్, వీరభద్ర కాలేజ్ కరస్పాండెంట్ రాజశేఖర్, తుపాకుల చంద్ర, చక్రాల వెంకటప్రసాద్, బలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సహకార సంఘ రుణాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 20 ప్రభాతవార్త

సహకార సంఘం అందించే వ్యవసాయ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహ్కకార సంఘం ప్రెసిడెంట్‌లు ఎర్రంరెడ్డి, పోలిరెడ్డి సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. సహకార సంఘం వారోత్సవాలలో భాగంగా ఆదివారం లక్కిరెడ్డిపల్లె సొసైటీ కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సహకారంతో మద్దిరేవుల, లక్కిరెడ్డిపల్లె సొసైటీల ద్వారా రైతులకు 30 కోట్ల దీర్ఘకాలిక రుణాలను అందించామన్నారు. ప్రతి ఎకరాలకు 2లక్షల రూపాయలు సహకార బ్యాంక్ ద్వారా రైతుల రుణాలు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి వైస్ చైర్మన్ విజయభాస్కర్, మాజీ బండల ఉపాధ్యాక్షుడు రామచంద్రారెడ్డి, వెంకటేష్, గురుమూర్తి, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి ఆర్థిక సాయం

-మానవత్వానికి మారుపేరు లయన్స్ క్లబ్

చిన్నమండెం.నవంబర్ 20 ప్రభాతవార్త

చిన్నమండెం మండలం చిన్నరసుపల్లెకు చెందిన రవి అతని భార్య ముగ్గురు పిల్లలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారి కుటుంబానికి ఆదివారం లయన్స్ క్లబ్ సబ్బుడు బి.రామ్మోహన్, బి.రమణయ్య, చేతులు మీదుగా ఆసపత్రి ఖర్చులకు రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రాయచోటి మదనపల్లె హైవేలో బైక్ మీద వెళుతున్న వీరిని కారు ఢీకొనడంతో ఒక కుమార్తె మరణించగా మిగిలిన వారికి తీవ్రగాయాలవ్వడం జరిగింది. వీరు నిరుపేదలు కావడం వీరికి సాయం చేయడానికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న రామ్మోహన్ వారి ఆర్థిక పరిస్థితి చూసి చలించి మానవత్వంతో తక్షణం 15 వేల రూపాయలు అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవ చేసే అవకావశం భగవంతుడు మానవునికి ఇచ్చిన గొప్ప వరమని రామ్మోహన్ అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్.మహమ్మద్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు శివారెడ్డి, మట్లి సర్పంచ్ నాగార్జునాచారి, లయన్స్ క్లబ్ సభ్యులు వెంకట్రామిరెడ్డి, లోకేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోటారు సైకిళ్లు ఢీ : ఇద్దరికి గాయాలు

దువ్వూరు, నవంబరు 20, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని స్టేట్‌బ్యాంక్ వద్ద ఆదివారం 2 మోటారు సైకిళ్లు ఢీకొనగా ఇద్దరికి బలమైన గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. ఆళ్లగడ్డకు చెందిన వ్యక్తి మోటారు సైకిల్‌పై వెళ్తూ ఉండగా, మండలంలోని ఉమా అనే వ్యక్తి మరో బైక్‌లో ఎదురెదురుగా ఢీకొన్నారు. దీంతో ఇద్దరికి బలమైన గాయాలు కావడంతో వెంటనే 108లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

సంబేపల్లె.నవంబర్ 20 ప్రభాతవార్త

కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల బస్టాండ్ సమీపంలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని రవీంద్రాచారి (44) మృతి చెందాడు. వివరాలలోకి వెళితే దేవపట్ల కస్పాకు చెందిన రవీంద్రాచారి ఆదివారం తెల్లవారుజామున రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంబేపల్లె ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

నా సంపాదనలో 10 శాతం పేదల సంక్షేమానికే వెచ్చిస్తా

ముక్కా రూపానందరెడ్డి

చిట్వేలి, నవంబరు 20 ప్రభాతవార్త

చిట్వేలి జిల్లా ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్, తిరుపతి శ్రీ బాలాజీ అరవింద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఫౌండేసన్ నిర్వాహకులు ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 1200 మంది బాధితులు తమ వివిధ కంటి సమస్యలకు పరిష్కారం పొందారు. వీరిలో 145 మంది కంటి శుక్ల ఆపరేషన్లకు ఎంపిక కాగా, 170 మందికి కళ్ల అద్దాలను, వారికి కంటి చుక్కల మందును పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 3 వేల మందికి ఉదయం, మధ్యాహ్నం ఫౌండేషన్ నిర్వాహకులు అల్పాహార, భోజన సదుపాయం కల్పించారు. ఈ శిబిరాన్ని సందర్శించిన ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అనేకమందికి కంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యయ, ప్రయాసాలకు భయపడి నెట్టుకొస్తున్న వారందరికీ ఈ కంటి వైద్యశిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు పాటూరి శ్రీనివాసులురెడ్డి, ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చిన్నారాయల్, ఎంపిపి చంద్ర, ఉప ఎంపిపి సుబ్రహ్మణ్యంరెడ్డి, టి.సుబ్రమణ్యం, వెంకటసుబ్బారెడ్డి, కోదండరామయ్య, సర్పంచ్ బాలు, మధుసూదన్‌రాజు, మండల మానవతా బాధ్యులు చౌడవరం సురేంద్రరెడ్డి, మునిరావు, రంగారెడ్డి, సుధీర్‌రెడ్డి, బాబు, స్థానిక ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, వ్యాయామ ఉపాధ్యాయులు డేవిడ్, ఎన్‌సిసి అధికారి రాజశేఖర్, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో ప్రతిభ చూపినవారికి హెల్పింగ్‌హ్యాండ్స్ సన్మానం

రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త

పడేల్‌ట్రిక్ క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థులను, మాస్టర్‌ను ఆదివారం హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు సన్మానించారు. అండర్-19 విభాగంలో జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పి.హర్షానంద్ రజిత పతకాన్ని సాధించాడు. అలాగే పి.రుద్రరూపక ఆనంద్ కూడ పతకాన్ని సాధించాడు. వీరిద్దరికి కోచింగ్ ఇచ్చిన మాస్టర్‌ను కూడ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు పలుకూరి వెంకటరమణ, పాలేటి రాధాకృష్ణారెడ్డి, నరసింహులు, రంగస్వామి, విశ్వనాథ్, హరికృష్ణంరాజు, వెంకటేశ్, పి.ఆనంద్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే ఆరు సూత్రాలు అమలు

-ఎన్.తులసిరెడ్డి

రాయచోటి.నవంబర్ 20 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాలు కార్యక్రమం అమలు చేస్తామని పిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. తులసిరెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ఒక శనిగ్రహంలా ప్రాంతీయ పార్టీలయిన వైకాపా, తెలుగుదేశం పార్టీలు రాహు కేతువులు గా ఉన్నాయని విమర్శించారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు అన్ని రంగాలకు ఆరు సూత్రాలు కార్యక్రమం అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రానికి సంజీవనీలాంటి ప్రత్యేకంహోదా రాయలసీమకు, ఉత్తరాంధ్రాకు ప్రత్యేక అభివృద్ధి కోసం ప్యాకేజీని ఏర్పాటు చేస్తామని కడప జిల్లలోని కడప స్టీల్ ప్లాంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని దుగ్గరాజు పట్నంలో ఓడరేవుకు నిధులు,పోలవరం ప్రాజెక్ట్ విశాఖ చెన్నై కారిడార్, విశాఖ, విజయవాడలో మెట్రోట్రైన్, విశాఖ రైల్వేజోన్, 3లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ, 500కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. తులసిరెడ్డిని రాయచోటి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అల్లాబకస్ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ ఎస్ఎండి గౌస్, పిసిసి మెంబర్ ఖదీర్, మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఖాదర్‌ఖాన్, రమణమ్మ, నాగలత, ఇమ్రాన్, ఇర్ఫాన్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

పులివెందుల రూరల్, నవంబరు 20, ప్రభాతవార్త :

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఆదివారం ఆటల పోటీలు నిర్వహించారు. సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్రం నందు చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాలల హక్కులకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్ మెంబర్ మంజుల వాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను విభిన్న దృష్టితో చూడాలని, వారిని చులకన చేసినా, అవహేళనగా మాట్లాడిన సందర్భాల్లో 1098కు సమాచారం ఇస్తే వారి రక్షణకు, సంరక్షణకు ముందుంటామని తెలిపారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ సిబ్బంది, చైల్డ్‌లైన్ సిబ్బంది జోసెఫ్, భవాణి, పుష్పరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఓ రైతుకు తీవ్ర గాయాలు

పెద్దతిప్పసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త:

పిటిఎం మండలానికి చెందిన మద్దయ్య గారి పల్లెకు చెందిన రైతు ప్రకాశ్ రెడ్డి(55) తన సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు పిటిఎంలో తన పనులను ముగించుకొని తిరిగి తన స్వగ్రామానికి వస్తుండగా మండల కేంద్రమైన పిటిఎం నుంచి మరో ద్విచక్ర వాహనం వెనుక నుంచి రైతు ప్రకాశ్ రెడ్డి వాహనాన్ని ఢీకొని వెళ్లిపోవడంతో ఈ రోడ్డు ప్రమాదంలో ప్రకాష్ రెడ్డికు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి హుటాహుటిన తమ కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

కమలాపురం నవంబర్ 20, ప్రభాతవార్త

కమలాపురం మండమ పెద్ద చెప్పలి గ్రామంలో పాండవుల గురువైన శ్రీ అగస్త్యేశ్వరునిచే ప్రతిష్టింపబడిన శివలింగం మరియు కృష్ణదేవరాయ కాలంలో నిర్మించిన శ్రీ చెన్నకేశస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈరోజు ఆదివారం కావడంతో పాటు కార్తీక మాసం చివరి వారం కావడంతో ప్రజలు,ముఖ్యముగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత గంగిరెడ్డికి మలేషియా యూనివర్శిటి డాక్టరేట్

రాజంపేట అర్బన్, నవంబరు 20 ప్రభాతవార్త

అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డికి మలేషియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక విద్యాభివృద్ధికి చేసిన కృషికి తనకు ఈ అవార్డు దక్కిందని గంగిరెడ్డి వెల్లడించారు. 1998లో అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్టు ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు తాను చేసిన కృషికి ఈ అవార్డు దక్కిందన్నారు. నాణ్యతతో కూడిన విద్యను అందించినందుకు డాక్టరేట్ దక్కడం తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఎందరో విద్యార్థులను అత్యున్నత స్థాయికి ఎదిగేలా తమ విద్యాసంస్థల ద్వారా సాధ్యమైందన్నారు. డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నమాచార్య విద్యాసంస్థల అధినేతకు డాక్టరేట్ దక్కడం పట్ల అన్నమాచార్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌లు